# పాలమూరు పరవశం..

- మహబూబ్‌నగర్ ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్
- జనంతో నిండిపోయిన గ్రౌండ్
- ఎండను సైతం లెక్కచేయకుండా సీఎం కోసం వేచి చూసిన జనం
- అధినేత స్పీచ్‌కు జనం జేజేలు

మహబూబ్‌నగర్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి ): మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాదసభ విజయవంతమైంది. బుధవారం నిర్వహించిన సభతో సీఎం కేసీఆర్ అన్ని నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభలు నిర్వహించినట్లయ్యింది. ఇంకా ఎన్నికలకు సరిగ్గా ఎనిమిది రోజులు ఉన్న సమయంలో పాలమూరులో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు పెద్దఎత్తున జనం హాజరయ్యారు. మధ్యాహ్నం మూడు గంటలకు సమావేశం నిర్వహించినప్పటికీ.. 12గంటల నుంచి జనం రావడం ప్రారంభించారు ఎండను సైతం లెక్కచేయకుండా కేసీఆర్ కోసం మూడు గంటలు వేచి చూశారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు మహబూబ్‌నగర్ రూరల్, అర్బన్, హన్వాడ మండలాల్లో పెద్దఎత్తున జన సమీకరణ నిర్వహించారు. దీంతో పాలమూరు పట్టణమంతా జనసంద్రమైంది. వచ్చిన జనాలకు బాయ్స్ కాలేజ్ గ్రౌండ్ సరిపోలేదు. చాలామంది రోడ్లపైనే ఉండిపోయారు. కేసీఆర్ రాగానే ఈలలు చప్పట్లతో ఘనంగా స్వాగతం పలికారు. అంతకుముందు హెలికాప్టర్ ద్వారా సభ వేదిక చుట్టూ చక్కర్లు కొట్టారు. కేసీఆర్‌కు కింది నుంచి అభివాదం చేయడం చాలామంది తమ సెల్ ఫోన్లలో హెలికాప్టర్ చుట్టూ తిరిగే విజువల్స్ రికార్డు చేశారు. సభావేదిక మీదకు రాగానే జనం ఒక్కసారిగా కేరింతలు కొట్టారు. జై కేసీఆర్, జై శ్రీనివాస్‌గౌడ్, జైజై బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు. ఇక ముఖ్యమంత్రి మాట్లాడుతున్నంతసేపు ప్రజలు పెద్దఎత్తున ప్రతిస్పందన తెలిపారు. మూడు గంటల కరెంట్‌పై, రైతుబంధుపై ధరణి తొలగించడంపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రకటనలపై జనం నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. మహబూబ్‌నగర్ అభివృద్ధి గురించి వివరించినంత సేపు చప్పట్లు కొట్టారు. చివర్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపిస్తే వచ్చే ప్రభుత్వంలో మంచి పదవి ఇస్తానని కేసీఆర్ హామీ ఇవ్వడంతో కార్యకర్తలు ఒక్కసారిగా జై కేసీఆర్ అంటూ నినదించారు. సీఎం కేసీఆర్ సభ వేదిక దిగిపోగానే కార్యకర్తలంతా వేదికపైకి పాటలకు జోష్‌తో డ్యాన్సులు చేశారు.



మహబూబ్‌నగర్ ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన ప్రజలు

## దారులన్నీ సీఎం కేసీఆర్ సభ వైపే

- కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటూ మిన్నంటిన నినాదాలు
- కిక్కిరిసిన ప్రజా ఆశీర్వాద సభ
- మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు నీరాజనం



కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలివస్తున్న ప్రజలు

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, నవంబర్ 22 : గులాబీ దళపతి సీఎం కేసీఆర్ ప్రజా ఆశ్వీరాద సభకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు మద్దతుగా పెద్దఎత్తున ఊరువాడ నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి జై కేసీఆర్ నినాదాలతో హోరెత్తించింది. మహబూబ్‌నగర్ పట్టణంలోని బుధవారం నిర్వ హించిన ప్రజా ఆశీర్వాదసభ జనసంద్రమైంది. నియెజకవర్గ నలుమూలల నుంచి తరలి వచ్చిన వేలాది మంది ప్రజలు, పార్టీ శ్రేణులు, జెండాలతో పట్టణమంతా గులాబీ వర్ణంపులు ముకుంది. సీఎం కేసీఆర్ రాక కోసం రెం డు గంటల ముందే ర్యాలీగా చేరుకోవడంతో సభా ప్రాగణం నిడిపో యింది. మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆయనకు మంచి ఉన్నత మైన పదవి కల్పిస్తానని కేసీఆర్ చెప్పిన సమయంలో కేరింతలు, చప్పట్లతో సభ ప్రాగణమంతా మార్మోగింది. కారు రావాలి.. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి నినాదాలతో సభ హోరెత్తింది. న్యూటౌన్ రహదారి వెంట ఎటు చూసినా బీఆర్ఎస్ జెండాలతో గులాబీమయమైంది. బుధవారం మధ్యాహ్నం 1 గంటల నుంచే సభకు ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చారు. పోలీసులు పకడ్బందీగా తనిఖీ చేసి సభా ప్రాంగణం లోనికి అనుమతించారు. సీఎం కేసీఆర్ మాట్లాడుతు న్నంతసేపు యువకులు, కార్యకర్తలు శ్రద్ధగా విన్నారు. పోలీసులు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముం దస్తు చర్యలు తీసుకున్నారు. ప్రజల కు ఎక్కడా ఇబ్బం దులు కాకుండా మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఏర్పాట్లు చేశారు. ఆశీర్వాద సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. హన్వాడ, మహబూబ్‌నగర్ రూరల్ మండలం, మున్సి పాలిటీ పరిధిలో 43వార్డుల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తలు, ప్రజలు బ స్సులు, కార్లు, ఆటోలు, ట్రక్లు, మోటా రుసైకిల్‌లో తరలివెళ్లారు.

సీఎం కేసీఆర్ సభకు తరలిన ప్రజలు

సీఎం కేసీఆర్ ప్రజా

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

- ఆటాపాటలతో హుషారెత్తించిన మధుప్రియ, శివజ్యోతి, బిత్తిరి సత్తి

పాలమూరు, నవంబర్ 22 : మహబూబ్‌నగర్ బుధవారం బాలుర మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వద సభలో సాంస్కృతిక కార్యక్రమాలు నాయకులు, కార్యకర్తలను హుషారెత్తించాయి . ఈ సభలో గాయని మధుప్రియ, శివజ్యోతి, బిత్తిరి సత్తి, మానుకోట ప్రసాద్ రకరకాల జానపద, తెలంగాణ యాస పాటలతో సభ మొత్తాన్ని అలరించారు. అదే విధంగా సభకు కుడి వైపున జానపద కళాకారులు రకరకాల నృత్యాలతో అలరించారు. సీఎం కేసీఆర్ వచ్చేంత వరకు ప్రజా ఆశీర్వాద సభలో పాటలకు ప్రజలు. నాయకులు, కార్యకర్తలు నృత్యాలు చేశారు. సభలో కారుగుర్తుకు మద్దతుగా జనసమూహంలోని ప్రజలు ఒక్కసారిగా తెలంగాణ పా టలకు చిందులేశారు. సభ ప్రాంగణం మొత్తం పాటలతో దద్దరిల్లింది. అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పాటల రూపంలో గాయని మధుప్రియ ఎంతో చక్కగా వివరించింది. అదే విధంగా శివజ్యోతి/సావిత్రి తెలంగాణ యాసలో ప్రభుత్వం పనితీరును సభకు వచ్చిన ప్రజలకు చక్కగా వివరిస్తూ ఆకట్టుకుంది. బిత్తిరి సత్తి తనదైన శైలిలో సభలోని ప్రజలల్లో చైతన్యాన్ని నింపాడు. గత కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలను ఆట, పాటలతో ప్రజలకు అర్థమైయ్యే విధంగా వివరించారు. కార్యక్రమంలో కళాకారులు బృందం, కళాకారులు పాల్గొన్నారు.



సభలో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తున్న బిత్తిరి సత్తి, మధు ప్రియ, శివజ్యోతి, ప్రసాద్

## గులాబీ మయమైన రహదారులు

హన్వాడ, నవంబర్ 22 : జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీరాద్వ సభకు సీఎం కేసీఆర్ రావడంతో రహదారులు గులాబీమయమయ్యాయి. హన్వాడ, మహబూబ్‌నగర్ రూరల్, మహబూబ్‌నగర్ టౌన్ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, మహిళలు డీసీఎంలు, ట్రాక్టర్లు, ఆటోలతో పాటు వివిధ వాహనాల్లో అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయ వంతం చేశారు. తెలంగాణ చౌరస్తా, ఎర్రసత్యం చౌరస్తా, డీఈవో చౌరస్తాతో పాటు బాలుర మైదానంకు వచ్చే రహ దరులు గులాబీ శ్రేణులతో నిండిపోయింది. సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఫొటోల ఫ్లెక్సీలతో జై తెలంగాణ జై కేసీఆర్, జై శ్రీనన్న అంటూ నినాదాలు చేసుకుంటూ సభ మైదానానికి బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చారు.



### శ్రీనన్నకే నా మొదటి ఓటు



మహబూబ్‌నగర్‌ను ఎంతో అభివృద్ధి చేసిండు రోడ్లు, చెట్లు, లైట్లు ఇంతవరకు ఎవరూ చేయలేదు. నాకు తొలిసారి ఓటు హక్కు వచ్చింది. ఇప్పుడు మొదటి ఓటు శ్రీనివాస్‌గౌడ్‌కే వేస్తాను. ఇంకా అభివృద్ధి చేస్తారు. పెద్ద పెద్ద కంపెనీలు ఇక్కడికే వస్తాయని, అందరికీ ఉద్యోగాలు దొరుకుతాయని సీఎం కేసీఆర్ చెప్పారు. అందుకే బీఆర్ఎస్‌కే నా ఓటు

**-లత ,నిరుద్యోగి, కొత్తగంజి, మహబూబ్‌నగర్**

### మళ్లీ కేసీఆరే సీఎం..



మళ్లీ మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతాడు. మా కష్టాలు తీర్చిండు, కేసీఆర్ సీఎం అయ్యాకా కరెంట్ మంచిగా ఉంటుంది. అందుకే నాకు న్న రెండు ఎకరాల్లో వరివేశాను..కేసీఆర్ మాటలు విందామని వచ్చాను. గతంలో రాత్రి వేళ్లల్లో రైతు లు కరెంట్ షాక్, పాములు, తేల్లు కరిచి చని పోయారు అన డంతో ఆయన మాటలో నిజమే ఉందని అనిపించిం ది.అందుకే మా ఇంటి ఓట్లు అన్ని కేసీఆర్, శ్రీనివాస్ గౌడ్‌కే వేస్తాం.

**-హనుమంతు, ఫత్తేపూర్, మహబూబ్‌నగర్ రూరల్ మండలం**

### కేసీఆర్ మాకు దేవుడితో సమానం



సభలో జనాన్ని చూసి చాలా సంతోషం అనిపించింది. రైతుబంధు, పింఛన్ వంటి మంచి పనులు చేస్తున్నాడు మన కేసీఆర్ సార్. వచ్చే నెల నుంచి పింఛన్ రూ.5,016 ఇస్తామంటున్నాడు. మాకు కేసీఆర్ సర్కారుపై నమ్మకం ఉంది. కారు గుర్తు మీద ఓటు వేస్తే కేసీఆర్ మళ్లీ సీఎం అవుతడు. మా సీనన్న పాలమూరు అభివృద్ధిలో ముందుకు పోతడు.

**- కూర మంగమ్మ,కోటకదిర, మహబూబ్‌నగర్ రూరల్ మండలం**

### నెల నెలా పింఛన్ వస్తున్నది



గతంలో రెండు వందల పింఛన్ సరిపోయేవి కావు బిడ్డ, ఇప్పుడు కేసీఆర్ నెలనెల రెండు వేల పింఛన్ ఇస్తుండు నాకేమి ఫికర్‌లేదు. నా ఖర్చులు పోను వెయ్యి మిగులుతున్నాయి. చాలు ఆయనను ఇకసారి చూసిపోదామని వచ్చాను. మళ్లీ గెలుస్తే మళ్లీ పెంచుతానని ఇప్పుడే చెపిండు..అందుకే కేసీఆర్ సార్‌కే నా ఓటు..

**-గొల్ల లక్ష్మమ్మ ,వేపూర్, హన్వాడ మండలం**

### కేసీఆర్‌ను చూడాలని వచ్చా



తెలంగాణ ఉద్యమం చేసి తెలంగాణ సాధించిన కేసీఆర్ సార్‌ను చూడడానికి వచ్చాను. ఆయనను చూశాక చాలా సంతోషం అనిపించింది. కేసీఆర్ సార్ రైతులను రాజు చేసిండు. రైతులకు రైతుబంధు సాయం అందించి వ్యవసాయ పెంచిండు. కాంగ్రెస్ కాలంలో కరెంట్, నీరు లేక తిప్పలు పడ్డాం. కేసీఆర్ కారు గుర్తుకు ఓటు వేసి పింఛన్, రైతుబంధు, తాగునీరును కాపాడుతం.

**–విజయ్‌కుమార్,ధర్మాపూర్, మహబూబ్‌నగర్ రూరల్ మండలం**

### సీఎం కేసీఆర్ స్పీచ్ చాలా బాగుంది



తెలంగాణ ఉద్యమం చేసి సావుతో కొట్లాడి తెలంగాణ సాధించిండు. మహబూబ్‌నగర్ ఎంపీకి పాలమూ రులో ఉండి గెలిచిండు. తెలంగాణ గవర్నమెంట్ మాకు తాగడానికి నీరు, రైతుబంధు, పింఛన్ ఇస్తుంది. కాంగ్రెస్ కాలంలో మాకు ఏం ఇయ్యలే. మా ఇంట్లో అందరం కారు గుర్తుకే ఓటు వేస్తాం. మీటింగ్‌లో కేసీ ఆర్ సార్ మాటలు చాలా ధైర్యామిచ్చింది.

**-బుడగ జంగం బలరాం, కోటకదిర ,మహబూబ్‌నగర్ రూరల్,మండలం**